# ఉమ్మడి కుటుంబం.. బంగారు కుటుంబం

**ఉమ్మడి కుటుంబ వ్యవస్థను పటిష్టం చేద్దాం**
**జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్**
**వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ**







**మన తొలివెలుగు, సిటీబ్యూరో (07 ఆగస్ట్ 2026) :** ఉమ్మడి కుటుంబం– బంగారు కుటుంబమని, నేటి సమాజంలో ఉమ్మడి కుటుంబాలు అంతరించిపోతున్నాయని, ఉమ్మడి కుటుంబ వ్యవస్థను పటిష్టం చేయాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్ అన్నారు. గత నెల 26వ తేదీ (ఆదివారం) తల్లిదండ్రుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జాగృతి అభ్యుదయ సంఘం హయత్‌నగర్ మండలంలోని 11 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించింది. భారతదేశ సమగ్రత, సార్వభౌమత్వం కుటుంబ వ్యవస్థ పటిష్టతతోటే ముడిపడి ఉందనే ఉద్దేశంతో ఉమ్మడి కుటుంబాల అసరాన్ని ఉపయోగాలను వివరిస్తూ జాగృతి అభ్యుదయ సంఘం 8వ తరగతి విద్యార్థుల మధ్య వ్యాస రచన పోటీలు నిర్వహించింది. ఈ పోటీలలో మొత్తం 584 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలతో పాటు పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ ఈ నెల 7వ తేదీ (శుక్రవారం) జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇంజాపూర్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్, హయత్ నగర్, వనస్థలిపురం, సాహెబ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, వైదేహీ నగర్ లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్, విజయపురి కాలనీ శ్రీ నాగార్జున టాలెంట్ స్కూల్, సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ శ్రీ వికాస్ మోడల్ హైస్కూల్, వనస్థలిపురం నారాయణ కాన్సెప్ట్ స్కూల్, శ్రీనివాసపురం కాలనీ సెయింట్ ఆన్స్ హై స్కూల్, వనస్థలిపురం సిద్ధార్థ హై స్కూల్, ప్రశాంతి విద్యానికేతన్ హై స్కూల్ నుండి మొత్తం 33 మంది విజేతలను ఎంపిక చేసి బహుమతులు ఇవ్వటంతో పాటు ప్రోత్సహించిన పాఠశాలలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా భావన శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతి ఒక్కరూ తన ఉన్నతికై తమ తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు, శ్రమ, ఖర్చు గురించి, తిరిగి వారు పెరిగి ప్రయోజకులు అయ్యాక తమ తల్లిదండ్రుల రుణాన్ని ఏవిధంగా తీర్చుకుంటారో అనే అంశాలపై హృద్యంగా, కంటతడి పెట్టించే విధంగా చాలా చక్కగా వ్యాస రచనలు చేశారని కొనియాడారు. ఉమ్మడి కుటుంబాల వలన తోడు ఉన్నారనే ధైర్యం, సాధించగలమనే పట్టుదల, అనుభవం గడించిన పెద్దల ఆలోచనలు పంచుకోవడం, సర్దుకుపోవడం, ఐకమత్యం లాంటి అనేక ప్రయోజనాలతో పాటు ప్రకృతి వనరులు కూడా పరిమితంగా వాడబడతాయన్నారు. కాంక్రీట్ కట్టడాలు తగ్గుతాయని, పర్యావరణ కాలుష్యం కూడా నియంత్రించబడుతుందనే సదుద్దేశంతో ఈ మెగా ఈవెంట్ నిర్వహించామని అన్నారు. పాఠశాలల యజమాన్యాల కోరిక మేరకు ఈ పోటీలు ప్రతి సంవత్సరం నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని భావన శ్రీనివాస్ తెలిపారు. ఆయా పాఠశాలల యాజమాన్యాలు మాట్లాడుతూ.. కుటుంబ సభ్యుల మధ్య బంధాలు, అనుబంధాలు, సోదర భావంతో మెలగ వలసిన తోటి మనుషుల మధ్య కొరవడుతున్న మానవ సంబంధాలు, నేటి సమాజ పోకడలకు ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. సమాజ మార్పు కోసం సత్ఫలితాలను ఇచ్చే జాగృతి అభ్యుదయ సంఘం ప్రతి కార్యక్రమానికి తమ వంతు ప్రోత్సాహం, సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు అరుణ, రమాదేవి, నాగార్జున, దినేష్, స్వదేశీ, వెంకటేశ్వర రెడ్డి, సుధారాణి, భవాని, వసుంధర, వనజ, పార్వతి, విద్యా, వెంకట్రావు, శ్రీనివాస్ తదితరులతో పాటు జాగృతి ప్రతినిధులు శ్రీరంగనాథ్, ఆనబత్తుల సత్యనారాయణ, కె.వి రమణయ్య, వేమారెడ్డి తదితరులు, పాఠశాలల టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి

**ఎంటీఏ ఆర్ఈఓయు టెక్నాలజీస్ యాజమాన్య నిరంకుశ వైఖరిని వ్యతిరేకిస్తూ సీఐటీయూ ర్యాలీ**
**కంపెనీలో పని చేస్తున్న 350 మంది ఫిక్స్ టర్మ్ కార్మికులను పర్మినెంట్ చేసే వరకు పోరాటం ఆగదు**
**సీఐటీయూ మల్కాజ్‌గిరి సహాయ కార్యదర్శి ఐలపురం రాజశేఖర్**




**మన తొలివెలుగు కుత్బుల్లాపూర్ రిపోర్టర్ టీ. రమేష్ (07 ఆగస్ట్ 2026) :** గాంధీనగర్ పారిశ్రామిక వాడలో ఎంటీఏఆర్ఈఓయు టెక్నాలజీస్ యాజమాన్య నిరంకుశ వైఖరిని వ్యతిరేకిస్తూ అక్రమంగా తొలగించిన ఫిక్స్ టర్మ్ కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలని సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ లో ర్యాలీ నిర్వహించారు. గాంధీనగర్ పారిశ్రామిక వాడలో ఎంటీఏఆర్ టెక్నాలజీస్ పరిశ్రమలో గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఫిక్స్ టర్మ్ కార్మికులతో యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయాలని ఆందోళన చేస్తున్న కార్మికులను విధుల నుండి తొలగింపుకు నిరసనగా షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు ఫిక్స్ టర్మ్ కార్మికులకు మద్దతుగా సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలపురం రాజశేఖర్, మండల కన్వీనర్ కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. గాంధీనగర్ పారిశ్రామిక వాడలో ఉన్న ఎంటీఏఆర్ ఈఓయు పరిశ్రమలో గత పది.. పదిహేను సంవత్సరాల నుండి 350 మంది ఐటిఐ డిప్లమా చదివి ఫిక్స్ టర్మ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. వీరికి ఎలాంటి ఉద్యోగ భద్రత లేక శాశ్వత ఉద్యోగ హోదా ఇవ్వకుండా ఒప్పందాలను పునరుద్ధరిస్తూ ఉద్యోగ భద్రతను దూరం చేస్తున్నారని, యాజమాన్యం కార్మికుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే విధంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కంపెనీలో పని చేస్తున్న 350 మంది ఫిక్స్ టర్మ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గత ఎనిమిది రోజులుగా ఆందోళన చేస్తున్న కార్మికులను అకారణంగా విధుల నుండి తొలగిస్తూ సెటిల్మెంట్ చేస్తూ నోటీసులు జారీ చేయడం కార్మిక హక్కులు కాలరాయడమేనని, కార్మికులను బానిసలుగా మార్చే కుట్రలో భాగమని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం తొలగించిన కార్మికులను వెంటనే విధులలోకి తీసుకొని పర్మినెంట్ కార్మికులుగా గుర్తించాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణతో ఎంటీఏఆర్ యాజమాన్యంతో కార్మికులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బొడిగె లింగస్వామి, ఇ. దేవదానం, కే. శీను, పసుల అంజయ్య, తిమ్మప్ప, కరుణాకర్, భాష, యాదవ రెడ్డి, ఆంజనేయులు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత, ముదిరాజ్ సంఘం పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మహేందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

**మన తొలివెలుగు బ్యూరో ప్రతినిధి ముత్తయ్య (07 ఆగస్ట్ 2026) :**నిస్వార్థమైన సేవ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే మంచి మనసున్న వ్యక్తి , నిత్యం ముఖంపై చిరునవ్వుతో, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పిలిచే కాంగ్రెస్ నేత, ముదిరాజ్ సంఘం పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గదగూటి మహేందర్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుక ఎంతో ఘనంగా జరిగింది. జన్మదిన వేడుకలను కుటుంబసభ్యుల, స్నేహితుల, శ్రేయోభిలాషుల, ఆప్తులు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఆయనను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయి తినిపించి ప్రత్యేక గౌరవాన్ని చాటి శుభాకాంక్షలు చెప్పారు. మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. మహేందర్ ముదిరాజుకు నీలం మధు ముదిరాజ్ శాలువా కప్పి కేక్ కట్ చేయించారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. ముదిరాజ్ ల సంక్షేమాన్ని , అభివృద్ధిని, ఐక్యతను కోరుకునే మహేందర్ ముదిరాజ్ భవిష్యత్తులో ముదిరాజ్ ల సంక్షేమానికి పాటుపడే విధంగా అనేక కార్యక్రమాలు కొనసాగించాలని కోరుకున్నారు.

**ఆదర్శవంతమైన జీవితం:**

నేటి తరానికి మహేందర్ జీవితం ఒక స్ఫూర్తిదాయకం. ఎప్పుడూ చిరునవ్వుతో ఉంటూ, ఎదుటి వారి కష్టాలను తన కష్టాలుగా భావించే మహేందర్ ముదిరాజ్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, వారు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, స్నేహితులు మనసారా కోరుకున్నారు.



## చేనేతను కాపాడండి

**సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ**
**గాజులరామారం లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు**




**మన తొలివెలుగు కుత్బుల్లాపూర్ రిపోర్టర్ టీ. రమేష్ (07 ఆగస్ట్2026) :**చేనేత రంగాన్ని ప్రభుత్వం కాపాడాలని, నేతన్నలకు తగిన న్యాయం చేయాలని సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ కోరారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఉమ్మడి గాజుల రామారం డివిజన్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు సాయినాథ్ నేత ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం ముఖ్య సలహాదారులు జీహెచ్ఎంసీ సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత వ్యవస్థను ప్రభుత్వం కాపాడాలని, వారికి తగిన న్యాయం చేకూరాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని, చేనేత గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గాజులరామారం పద్మశాలి సేవా సంఘం కార్యనిర్వహక అధ్యక్షులు డాక్టర్ రాంచందర్, ప్రధాన కార్యదర్శులు సారంగి అశోక్, ఉపాధ్యక్షులు బద్రి, ఆవిడపు సతీష్, కార్యదర్శులు మోకులా శంకర్, గోంటెల శ్రీనివాస్, ఆంజనేయులు, దామోదర్, ఈశ్వర్, ప్రసాద్, సాయి, కిరణ్, దేవరపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినోతో ఆయిల్‌పామ్ మేలు

**సాగు వైపు దృష్టి సారించాలి**
**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





**మన తొలివెలుగు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో రిపోర్టర్ ఎన్. హరీష్ (07ఆగస్ట్2026) :**ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు వరికి బదులుగా ఆయిల్‌పామ్ వంటి అధిక లాభసాటి ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం గోపాల్‌పేట మండలం తాడిపర్తి గ్రామంలో రైతు భాను పొలంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయిల్‌పామ్ మొక్కల నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, మొక్క నాటారు. ?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్ రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని, ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ, ఉద్యాన అధికారులు గ్రామాల వారీగా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పొలాలకు రహదారి సౌకర్యం కల్పించాలని రైతులు కోరగా.. ఉపాధి హామీ బీవీజీ రామ్‌జీ పథకం కింద ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ సుధీర్ రెడ్డి, డీహెచ్ఎస్ఓ విజయ్ భాస్కర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే ఆరోగ్య శ్రీ పథకం

**కొమ్ము రాజశేఖర్ మాదిగ**



**మన తొలివెలుగు రంగారెడ్డి జిల్లా బ్యూరో 07ఆగస్ట్ 2026):**మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే ఆరోగ్య శ్రీ పథకం ఆచరణలోకి వచ్చింది అని ఎల్బీనగర్ ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము రాజశేఖర్ మాదిగ అన్నారు. కొత్తపేటలో కొమ్ము రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ము రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ పోరాటం ఫలితంగానే ఆరోగ్యశ్రీ పథకం తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. 2004 ఆగస్ట్ 7న గుండె జబ్బుల చిన్నారుల సదస్సు జరిగిందని, ఆ సదస్సులో ఒక బాలుడు మృతి చెందగా మృతదేహంతో ట్యాంక్ బండ్ పై మందకృష్ణ మాదిగ ఆందోళనతో ప్రభుత్వం దిగివచ్చి ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రకటించి ఆరోగ్యశ్రీ రూప కల్పన చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీసాల నాగరాజు, డప్పు కళాకారుల సంఘం మహంకాళి శ్రవణ్, సురారపు హుస్సేన్, పాల్వాయి రమేష్, ఇరుగు చంటి, ఇరుగు నాగరాజు, శ్రీను, సతిష్, రవి, వెంకటేష్, వెంకన్న, యల్లయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

